యూనివర్సిటీల్లో ఆన్‌లైన్ క్లాసులు?

(మొదటి పేజీ తరువాయి)

అందించే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. పరిస్థితులను బట్టి విద్యా సంవత్సరాన్ని కుదించే అవకాశంపైనా చర్చిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ తరగతుల నిర్వహణపై ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. నీటి కొరత తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరాన్ని బట్టి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. ఇప్పటికే కొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలు దీపావళి సెలవులను పొడిగించి, ఆన్‌లైన్ తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

ఓయూలో విద్యార్థులే అధికం

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నీటి అవసరాలు భారీగా ఉండటంతో సమస్య తీవ్రత పెరిగే అవకాశముంది. క్యాంపస్ హాస్టళ్లలోనే పది వేలకు పైగా విద్యార్థులు నివసిస్తున్నారు. వందలాది మంది అధ్యాపకులు, ఇతర సిబ్బంది కూడా క్యాంపస్‌పైనే ఆధారపడి ఉంటున్నారు. ఇంతమందికి తాగునీరు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, వంటశాలలు, ఇతర అవసరాలకు నీటిని అందించడం యూనివర్సిటీ యంత్రాంగానికి సవాలుగా మారుతోంది. మరోవైపు క్యాంపస్ పరిసరాల్లోని ఆక్రమణలు, నీటి వనరుల వినియోగంపైనా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. క్యాంపస్ అవసరాలకు ఉద్దేశించిన నీటి వనరులపై అదనపు ఒత్తిడి పడుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

జేఎన్టీయూ, కాకతీయకూ కష్టాలే!

ఓయూతో పాటు రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లోనూ నీటి అవసరాలు అధికంగా ఉన్నాయి. జేఎన్టీయూ హైదరాబాద్ ప్రధాన క్యాంపస్, అనుబంధ కళాశాలల్లో సుమారు 8 నుంచి 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో దాదాపు ఆరు వేల మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరందరికీ తాగునీరు, ఇతర అవసరాలకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేయడం అధికారులకు సవాలుగా మారుతోంది. హాస్టళ్లలో నీటి సరఫరా నిలిచిపోతే విద్యార్థుల దైనందిన జీవనంతోపాటు తరగతులు, పరీక్షలు, ప్రయోగశాలల నిర్వహణపైనా ప్రభావం పడే ప్రమాదముంది.



ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా చర్యలు

నీటి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా చర్యలు చేపడతామని ఓయూ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని, పరిస్థితి మరింత దిగజారితే అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే ఆన్‌లైన్ తరగతులకు మారే అవకాశాన్నీ పరిశీలిస్తామన్నారు. అయితే ప్రస్తుతం ఓయూ క్యాంపస్‌లో నీటి సమస్య లేదని, అందుకే ఆన్‌లైన్ పాఠాలపై ఆలోచన చేయడం లేదని వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ స్పష్టం చేశారు.

పరిస్థితిని పరిశీలిస్తున్నాం: బాలకిష్టారెడ్డి

విశ్వవిద్యాలయాల్లో నీటి సమస్యపై సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని టీజీసీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. నీటి కొరతతో వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, పరిస్థితులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

నీటి పొదుపుపై అవగాహన అవసరం

కేవలం ప్రత్యామ్నాయ నీటి వనరులపైనే ఆధారపడకుండా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిలో నీటి పొదుపుపై అవగాహన కల్పించాల్సిన అవసరముంది. క్యాంపస్‌లలో నీటి వృథాను అరికట్టడం, లీకేజీలను సరిచేయడం, వినియోగాన్ని పర్యవేక్షించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడం వంటి చర్యలు చేపట్టాలి. నీటి కొరతను ఎదుర్కొనేందుకు ఆన్‌లైన్ తరగతులు తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడినా, విశ్వవిద్యాలయ విద్యలో ప్రయోగశాలలు, పరిశోధనలు, ప్రాక్టికల్స్, గ్రంథాలయ వినియోగం, ప్రత్యక్ష బోధనకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, పేద విద్యార్థులందరికీ ఇంటర్నెట్, కంప్యూటర్లు, ఇతర డిజిటల్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆన్‌లైన్ తరగతులతోనే విద్యా ప్రమాణాలను కొనసాగించడం సాధ్యమా? అన్న సందేహాలు విద్యావేత్తలు, విద్యార్థి, అధ్యాపక సంఘాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచాలి

ఈ నెల 15లోగా ఓపీ సేవలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ): వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పెండింగ్ పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో టిమ్స్ అల్వాల్, టిమ్స్ ఎల్బీనగర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్వరలో ప్రారంభించనున్న వరంగల్ ఆస్పత్రిలో ప్రతి ఫ్లోర్ ప్లాన్‌ను పరిశీలించారు. తొలుత ప్రారంభించనున్న ఓపీ సేవలకు అవసరమైన రిజిస్ట్రేషన్ డెస్కులు, కన్సల్టేషన్ గదులు, ఫార్మసీ, డయాగ్నస్టిక్స్ తదితర ఏర్పాట్లను ఈ నెల 15లోగా పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఆరు ఆపరేషన్ థియేటర్లను సైతం సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేయాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సేవలు, సౌకర్యాలు కల్పించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం నియమించిన వైద్యుల బృందం వరంగల్ ఆస్పత్రితోపాటు అల్వాల్, కొత్తపేట టిమ్స్ ఆస్పత్రులను క్రమం తప్పకుండా సందర్శించి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. అల్వాల్ టిమ్స్‌లో పనులు తుది దశకు చేరాయని, వైద్య పరికరాల ఏర్పాటు కొనసాగుతోందని అధికారులు వివరించారు. ఎల్బీనగర్ టిమ్స్ పనులు వచ్చే ఏడాది మార్చి నాటికి తుది దశకు చేరుకుంటాయని తెలిపారు. మూడు ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దామోదర స్పష్టం చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు





20 ఏళ్లుగా ఎదురుచూస్తున్నా పరిష్కారం కాని సమస్య

ప్రభుత్వానికి చెల్లించిన సొమ్ముకు న్యాయం చేయాలి

టీమ్ జేఎన్‌జే మహాధర్నాలో పాత్రికేయులు

హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించి, చివరకు వారిని రోడ్డున పడేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆంధ్రభూమి మాజీ సంపాదకులు ఎంవీఆర్ శాస్త్రి విమర్శించారు. జర్నలిస్టులు జీవిత చరమాంకంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం నివాస వసతి కూడా లేకుండా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (జేఎన్‌జే) సభ్యులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ టీమ్ జేఎన్‌జే ఆధ్వర్యంలో మంగళవారం ధర్నాచౌక్ వద్ద పాత్రికేయులు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ.. జేఎన్‌జే సభ్యుల ఆందోళనకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. వారికి తక్షణమే స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వానికి డబ్బు చెల్లించి 20 ఏళ్లుగా స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుభూతితో వ్యవహరించాలని వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారంపై తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. తమ ఆందోళన ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, దశాబ్దకాలానికి పైగా పెండింగ్‌లో ఉన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ధర్నా చేపట్టామని జేఎన్‌జే డైరెక్టర్లు పీవీ రమణరావు, కె. అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. తాము ప్రభుత్వానికి ధర చెల్లించి కొనుగోలు చేసిన నిజాంపేట్, పెట్ బషీరాబాద్ స్థలాలను సభ్యులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సూచన మేరకు సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకుని ప్రభుత్వానికి అందజేసినట్లు గుర్తు చేశారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు సైతం ధర్నాలో పాల్గొని, గత 18 ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు బ్రహ్మానందబేరితోపాటు జర్నలిస్టు సంఘాల నాయకులు బసవపున్నయ్య, రాజశేఖర్, మామిడి సోమయ్య, మహేంద్రరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. టీమ్ జేఎన్‌జే సభ్యులు తాత శ్రీనివాసరావు, రామచంద్రరావు, అస్మా అంజుం, శివరామకృష్ణ, డి. వెంకటేశ్వర్లు, సముద్రాల సురేందర్, శ్రీదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డిస్మిస్ ఉద్యోగులకు మరో అవకాశం

అర్హుల పునఃనియామకానికి హైపవర్ కమిటీ ఏర్పాటు

ఐదు ఏళ్లలో రెండేళ్లు 100 మస్టర్లు తప్పనిసరి

ఈ నెల 14లోగా దరఖాస్తుల సమర్పణకు గడువు

హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ) : విధులకు గైర్హాజరైన కారణంగా 2023 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 మధ్య ఉద్యోగాల నుంచి తొలగించబడిన మాజీ ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం మరో అవకాశం కల్పించింది. అర్హులైన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2026 ఏప్రిల్ 1 నాటికి 46 ఏళ్ల లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఈ అవకాశానికి అర్హులని స్పష్టం చేసింది. ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరో అవకాశం కల్పించాలని పలువురు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన భట్టి, ఈ అంశాన్ని పరిశీలించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో పునఃనియామక ప్రక్రియకు యాజమాన్యం శ్రీకారం చుట్టింది.



అర్హతలు ఇవీ..

తొలగింపునకు ముందు ఐదు క్యాలెండర్ సంవత్సరాల్లో ఏవైనా రెండేళ్లలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ (యూజీ), కేటగిరీ – 1 పోస్టులో తిరిగి నియామకానికి వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. అర్హులైన మాజీ ఉద్యోగులు నిర్దేశిత ప్రొఫార్మాలో దరఖాస్తు పూర్తి చేసి, తాము చివరిగా పనిచేసిన గని లేదా విభాగం అధిపతికి ఈ నెల 14లోగా సమర్పించాలి. ఏరియా జనరల్ మేనేజర్లు దరఖాస్తులను పరిశీలించి, అర్హుల వివరాలను తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారులకు పంపించాలని యాజమాన్యం ఆదేశించింది. పూర్తి వివరాలకు సంబంధిత గని లేదా విభాగం అధికారులను సంప్రదించాలని సూచించింది.

కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలి

బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి : దేవని సతీష్ మాదిగ



హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ) : రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ను ఉల్లంఘించారంటూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేసు నమోదు చేయాలని, పార్టీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దళితుల పట్ల అంటరానితనాన్ని ప్రోత్సహించేలా కేసీఆర్ వ్యవహరించారని ఆరోపించారు. సెప్టెంబర్ 7న అసెంబ్లీలో జరిగిన తోపులాట సందర్భంగా దళిత స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి దూషించినా కేసీఆర్ స్పందించలేదని విమర్శించారు. దీనికి నిరసనగా మరుసటి రోజు మాదిగ మాల జేఏసీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద వెయ్యి డప్పులతో నిరసన చేపట్టినట్లు తెలిపారు. దళితులు వచ్చిన కారణంగా వరదరాజాపూర్‌లో, అనంతరం ఫామ్‌హౌస్ పరిసరాల్లో పసుపు నీళ్లతో శుద్ధి చేయించారని ఆరోపించారు. కేసీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని, ఆయన ఎమ్మెల్యే సభ్యత్వంతోపాటు బీఆర్ఎస్ పార్టీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఈసీని కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో గణేశ్ వేడుకలు, బతుకమ్మ సంబరాల్లో దళితులకు వేరుగా ఏర్పాట్లు చేశారని ఆరోపించారు. దళితుల వివక్షకు సంబంధించిన అంశాలను ప్రజలకు వివరిస్తామని సతీష్ మాదిగ, జేఏసీ నాయకులు బొల్లె సైదులు మాదిగ, మంకాళి రాంచంద్రం మాదిగ తెలిపారు.

సిక్కుల ఊచకోత బాధాకరం

ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

బీజేపీ ప్రధాన కార్యదర్శి గౌతంరావు

హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ) : 1984 నవంబర్‌లో దేశవ్యాప్తంగా జరిగిన సిక్కుల ఊచకోత భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. నాటి కాంగ్రెస్ పాలకులు బాధితులకు న్యాయం చేయకుండా నిందితులను కాపాడే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సిక్కుల ఊచకోతలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌతమ్‌రావు, మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జగ్‌మోహన్ సింగ్ పాల్గొని బాధితుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ.. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మరణం అనంతరం దేశంలోని 52 నగరాల్లో నాలుగు రోజుల పాటు వేలాది మంది సిక్కులు హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలపై జరిగిన దాడులు, అకృత్యాలను దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నాటి కాంగ్రెస్ నాయకత్వం హంతకులకు అండగా నిలిచి, బాధిత కుటుంబాలకు న్యాయం జరగకుండా అడ్డుకుందని విమర్శించారు.

నోటీసు లేకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తే చర్యలు

ప్రైవేటు వర్సిటీలకు ఉన్నత విద్యామండలి హెచ్చరిక

బోధన, బోధనేతర సిబ్బంది ఫిర్యాదులపై స్పందన

యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 3 (తెలుగుప్రభ) : ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందిని ముందస్తు నోటీసు లేకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారనే ఫిర్యాదులపై తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) స్పందించింది. నిబంధనలు, మార్గదర్శకాలు పాటించకుండా ఉద్యోగుల సేవలను ఆకస్మికంగా రద్దు చేయరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లకు మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ మంగళవారం నోటీసులు జారీ చేశారు. విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది నుంచి ఈ మెయిల్స్, లేఖల రూపంలో ఫిర్యాదులు అందుతున్నాయని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సరైన ముందస్తు నోటీసు ఇవ్వకుండా, వర్తించే నియమావళిని అనుసరించకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని వారు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్దేశిత విధివిధానాలు పాటించకుండా ఉద్యోగులను తొలగించడం వల్ల వారి సేవా పరిస్థితులు దెబ్బతినడంతోపాటు, విద్యాసంస్థల్లోని విద్యా వాతావరణం పైనా ప్రతికూల ప్రభావం పడుతుందని ఉన్నత విద్యామండలి అభిప్రాయపడింది. తమ పరిధిలోని ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్లను ఆదేశించింది. అనుబంధ కళాశాలలు కూడా నిబంధనలు పాటించేలా సూచనలు జారీ చేయాలని స్పష్టం చేసింది. విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం (యూజీసీ), అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ), ఇతర చట్టబద్ధ నియంత్రణ సంస్థలు నిర్దేశించిన నియమాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని నోటీసులో పేర్కొంది.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం:- మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

వేలం అమ్మకపు ప్రకటన సహిత ఇ.-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను లాంఛనంగా స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) ఆక్సీ విజన్ హోమ్ కేర్, ఇంటి నెం. డి-23, పి అండ్ టి కాలనీ, రిచ్‌మండ్ విల్లాస్, సనసిటీ, హైదరాబాద్ - 500001, తెలంగాణ. మరియు కూడా: ఇంటి నెం. 6-6-23/1, ప్లాట్ నెం.23లో భాగం, బ్లాక్ డి, ఎస్.నెం. 96/2 మరియు 96/3, బండ్లగూడ జాగీర్, హైదరాబాద్ - 500001. 2) ఆయేషా సిద్దిఖ, ఫ్లాట్ నెం. 608, 6వ అంతస్తు, క్రెసెంట్ హైట్స్ అపార్ట్‌మెంట్స్, దర్గా ఖలీజ్ ఖాన్, కిస్మత్‌పూర్, హైదరాబాద్ - 500001, తెలంగాణ. 3) మిన్హాజ్ ఉల్లా ఖాన్, ఫ్లాట్ నెం. 608, 6వ అంతస్తు, క్రెసెంట్ హైట్స్ అపార్ట్‌మెంట్స్, దర్గా ఖలీజ్ ఖాన్, కిస్మత్‌పూర్, హైదరాబాద్ - 500001, తెలంగాణ.. రుణ ఖాతా నెం. 54586716.,

రావలసిన బకాయి మొత్తం: 14-07-2026 నాటికి రూ. 1,14,36,611/- (ఒక కోటి పధ్నాలుగు లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల పదకొండు రూపాయల మాత్రమే) పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ / అనుషంగిక ఖర్చులు / వ్యయాలు అదనం.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైనా ఉంటే వాటి వివరాలు: --- లేవు.

స్థిరాస్తి వివరణ: సెక్యూరిటీల షెడ్యూలు-I: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, బండ్లగూడ జాగీర్ గ్రామం మరియు మునిసిపాలిటీ లో సర్వే నెం. 96/2 & 96/3 లలో మొత్తం 345 చ.గ.లకు గాను 236 చ.గ.లు లేదా 197.29 చ.మీ.ల విస్తీర్ణంలో బ్లాక్ - డి లోని ప్లాట్ నెం. 23 భాగంలోమొత్తం 5520 చ.అ.ల కట్టబడి ప్రదేశంతో గ్రౌండ్ + 2 అప్పర్ అంతస్తులతో ఇంటి నెం. 6-6-23/1 (1260110744)తో గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.22, దక్షిణం: 33'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 40'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 23 భాగం మరియు ప్లాట్ నెం. 24.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ & సమయం	బయానా ఆఖరి తేదీ & సమయం
రూ .2,25,58,080 /-	రూ .22,55,808/-	రూ.1,00,000/-	08-12-2026న ఉ. 11 గం॥ల నుండి మ. 12.00ల వరకు	07-12-2026న సా. 06.00 గం॥ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

1)వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడింగ్ ఉంటుంది. 2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేదీ మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము–II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. 3) ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గురుగ్రాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు:124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. 4) ఆసక్తి గల బిడ్డరు వేలం కొరకు వ్యక్తిగతంగా హాజరయి మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతనంతట /ఆమెనంతట కొరకు అతడు / ఆమె బిడ్డింగ్ ప్రభావితమగునట్లు బ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. దీనికి సంబంధించి అధీకృత వ్యక్తిని అనుమతించరు. 5) కాగోరు బిడ్డర్ టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016; వేలం జరిగే ప్రదేశం: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 వద్ద నుండి పొందవచ్చును. 6) కాగోరు బిడ్డర్ తమ బిడ్డును సీల్ ఎన్వలప్‌లో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన తేది 07/12/2026న సా. 6.00 గం.లోగా దాఖలు చేయవలెను. 7) ఆస్తుల తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు ఔత్సాహిక బిడ్డర్లు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 అధీకృత అధికారి ఎ. నరసింగరావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515) ను సంప్రదించవచ్చును. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. 8) సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 08.12.2026న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. వీరిని టెండరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అయినప్పటికీ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. 9) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. 10) అమ్మకం సర్టిఫికెట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. 11) విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తింపు విధంగా కన్వేయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. 12) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టీడీఎస్, జీఎస్టీ ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. 13) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 04-11-2026 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్,1వ అంతస్తు, ఇ.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

వేలం అమ్మకం ప్రకటన కమ్ ఇ.-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను లాంఛనప్రాయ స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1.ఫుడ్ పిప్సానెట్: ఇంటి నం. 10-3-29/ఎ/1, విజయ్ నగర్ కాలనీ, మల్లేపల్లి, హైదరాబాద్ 500057, తెలంగాణ. మరియు ఫ్లాట్ నం. 506, ఐదవ అంతస్తు, అమీల్య అన్మోల్ రెసిడెన్సీ, ఇంటి నం. 10-3-291/7, 8, 9 మరియు 10-3-291/7/ఎ, 10-3-29/ఎ/, ప్లాట్ నం. 24, హైదరాబాద్ 500028. 2. అఫ్జాన్ జబీన్ : ఇంటి నం. 10-3-291/7/ఎ/206, దేవునికుంట రోడ్, విజయ్ నగర్ కాలనీ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ 500028. 3. మొహమ్మద్ షేక్ రవూఫ్ : ఇంటి నం. 12-2-920/7, ఫ్లాట్ నం. 201, ఆసిఫ్ నగర్, జీబా బాగ్, హైదరాబాద్ 500028, తెలంగాణ. 4.మహమ్మద్ షేక్ మొహ్సిన్: హెచ్12-2-920/7, ఫ్లాట్ నం. 201, ఆసిఫ్ నగర్, జీబా బాగ్, హైదరాబాద్ 500028, తెలంగాణ. ఖాతా నం.: 24597395.

మొత్తం బకాయి మొత్తం: 23-04-2026 నాటికి రూ. 18,64,965/- (పద్దెనిమిది లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే). పూర్తి చెల్లింపు జరిగే తేదీ వరకు అదనపు వడ్డీ/అనుబంధ ఖర్చులు /ఇతర వ్యయాలతో.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు, ఆస్తిపై ఏవైనా భారాలు ఉంటే వాటి వివరాలు: --- ఏమీ లేవు

స్థిరాస్తుల వివరాలు : సెక్యూరిటీల షెడ్యూల్-I :- తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఆసిఫ్ నగర్, విజయ్ నగర్ కాలనీలోని ప్లాట్ నం.24పై మున్సిపల్ ఇంటి నంబర్లు 10-3-291/7, 8 మరియు 9, 10-3-291/7/ఎ, 10-3-291/8/ఎ గల ఆవరణలో మొత్తం 600 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ సహా), 30.93 చదరపు గజాలు లేదా 25.86 చదరపు మీటర్ల అవిభాజ్య భూమి వాటాతో "అమూల్య అన్మోల్ రెసిడెన్సీ" అనే భవన సముదాయంలోని ఐదవ అంతస్తులో గల ఫ్లాట్ నం. 506 యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నం. 505, తూర్పు: 5 అడుగుల 6 అంగుళాల వెడల్పు కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ & సమయం	బయానా ఆఖరి తేదీ & సమయం
రూ.33,00,000/-	రూ.3,30,000/-	రూ.1,00,000/-	08/12/2026న ఉ. 11 గం నుండి మ.12 గం.	07 /12/2026న సా 06:00 గం. వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

(1)వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేదీ మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము–II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. (3) ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గురుగ్రాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. (4) ఔత్సాహిక బిడ్డరు వేలంలో వ్యక్తిగతంగా హాజరు కావలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతడు/ఆమె / వారంతట వారే బిడ్డింగ్ కొరకు ప్రభావితమగునట్లు అతడు / ఆమె వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. ఇందుకు సంబంధించి ఎటువంటి అధీకృత వ్యక్తిని అనుమతించరు. (5) కాగోరు బిడ్డర్ టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్. చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016. వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 వద్ద నుండి పొందవచ్చును. (6) కాగోరు బిడ్డర్ తమ బిడ్డును సీల్ ఎన్వలప్‌లో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 07.12.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి. (7) ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016, అధీకృత అధికారి ఎ.నర్సింగ్‌రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది.(8) సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 08.12.2026న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. వీరిని టెండరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. (9) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి.మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. (10) అమ్మకం సర్టిఫికెట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. (11) జయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వేయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. (12) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. (13) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 04-11-2026. సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్,1వ అంతస్తు, ఇ.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

వేలం అమ్మకం ప్రకటన కమ్ ఇ.-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను లాంఛనప్రాయ స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1.) డ్రెమ్స్ ఇంటీరియర్ వర్క్స్ అండ్ డెకరేట్, షాప్ నెం 1-10-61/14/సి, షాసాహబ్ గుట్ట, మహబూబ్ నగర్ - 509001 తెలంగాణ మరియు ఎంఐజి ఐ ఇ.నెం19, సర్వే నెం 48 నుండి 57, అప్పన్నపల్లి జిపి హౌసింగ్‌బోర్డ్ కాలనీ, మహబూబ్ నగర్, ఫేజ్ 1, మహబూబ్ నగర్ -509001 2.) రెహానా బేగం ఇ.నెం. 12-6-19 ఎపిహెచ్‌బి కాలనీ హౌసింగ్ బోర్డ్‌కాలనీ, ఎస్‌విఎస్ హాస్పిటల్ మహబూబ్ నగర్, తెలంగాణ 3.) మొహమ్మద్ రిజ్వాన్ అహ్మద్ షాప్ నెం 1-10-61/14/సి, షాసాహబ్ గుట్ట, మహబూబ్ నగర్ 509001 తెలంగాణ 4.) మహమ్మద్ ఖలీల్ అహ్మద్ ఇ.నెం 12-6-19 ఎపిహెచ్‌బి కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎస్‌విఎస్ హాస్పిటల్, మహబూబ్ నగర్, తెలంగాణ, ఖాతా నం.37084357,

మొత్తం బకాయి మొత్తం: 10-06-2026 నాటికి రూ.18,12,800.2/- (పద్దెనిమిది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల రెండు పైసలు మాత్రమే) పూర్తి చెల్లింపు జరిగే తేదీ వరకు అదనపు వడ్డీ/అనుబంధ ఖర్చులు /ఇతర వ్యయాలతో.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు, ఆస్తిపై ఏవైనా భారాలు ఉంటే వాటి వివరాలు: --- ఏమీ లేవు

స్థిరాస్తుల వివరాలు : సెక్యూరిటీల షెడ్యూల్-I :- మహబూబ్‌నగర్‌లోని ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీ, ఫేజ్ 1లో, అప్పన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 48 నుండి 57లో మొత్తం విస్తీర్ణం 133.33 చదరపు గజాలలో 303.93 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన ఎం.ఐ.జి.1, ఇంటి నం. 19 గల యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: 20/ఎంఐజి I, దక్షిణం: ఇంటి నం. 18/ఎంఐజి I, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటి నం.12/ఎంఐజి I.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ & సమయం	బయానా ఆఖరి తేదీ & సమయం
రూ.59,25,250/-	రూ. 5,92,525/-	రూ. 1,00,000/-	08/12/2026న ఉ. 11 గం నుండి మ.12 గం.	07 /12/2026న సా 06:00 గం. వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

(1)వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేదీ మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము–II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. (3) ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గురుగ్రాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. (4) ఔత్సాహిక బిడ్డరు వేలంలో వ్యక్తిగతంగా హాజరు కావలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతడు/ఆమె / వారంతట వారే బిడ్డింగ్ కొరకు ప్రభావితమగునట్లు అతడు / ఆమె వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. ఇందుకు సంబంధించి ఎటువంటి అధీకృత వ్యక్తిని అనుమతించరు. (5) కాగోరు బిడ్డర్ టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్. చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016. వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 వద్ద నుండి పొందవచ్చును. (6) కాగోరు బిడ్డర్ తమ బిడ్డును సీల్ ఎన్వలప్‌లో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 07.12.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి. (7) ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016, అధీకృత అధికారి ఎ.నర్సింగ్‌రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. (8).సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 08.12.2026న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. వీరిని టెండరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. (9) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి.మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. (10) అమ్మకం సర్టిఫికెట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. (11) జయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వేయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. (12) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. (13) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్ , తేదీ: 04-11-2026. సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్